వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 31 అక్టోబర్ 2023

సమాధుల తొలగింపుపై కలెక్టరుకు వినతి..

కడప వైద్యవిభాగం, అక్టోబరు 30, ప్రభాతవార్త

కడప నగరంలో పేరు ప్రఖ్యాతలున్న యాకూబ్ సాహెబ్ ఖబరస్తాలో ఉన్న సమాధులను తొలగించాలని జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ విషయమై కడప కలెక్టరును తెదేపా సీనియర్ నాయకులు వి.ఎస్.అమీర్‌బాబు సమాధుల తొలగింపుపై మరోసారి పునరాలోచించాలని ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ప్రెసిడెంట్లు నిసార్ అహ్మద్, సెక్రటరీ ఫారూక్, అడ్వకేట్ అలీఖాన్, అక్రం, హమీద్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కూచిపూడిలో గురుకుల విద్యార్థినికి అవార్డు

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లెలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న ఉమా దుర్గావతి విద్యార్థినీ రాష్ట్ర స్థాయి కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన చేసి శివనంది అవార్డు అందుకున్నారని ప్రిన్సిపల్ విజయ తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 15వ తేదీన కాళహస్తిలో జరిగిన నృత్య ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చి శివనంది అవార్డు అందుకున్నామని ఆమె తెలిపారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ అంజనీ, ఉపాధ్యాయులు ఝాన్సీ పాల్గొన్నారు.

హౌసింగ్ పెండింగ్ పనులు పూర్తి చేయండి

క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయ్‌రామరాజు

కడప అక్టోబర్ 30, ప్రభాతవార్త

పేదలందరికీ ఇళ్ళు.. కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ పనులను సంపూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సభాభవన్‌లో హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్నకు చెబుదాం, వైద్యం, విద్య, ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, నాడు-నేడు పనుల పురోగతిపై.. జేసీ జి. గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డిఆర్వో గంగాధర్ గౌడ్, హౌసింగ్ పీడి కృష్ణయ్య లతో కలిసి క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా.. జగనన్న హౌసింగ్ లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను.. ఇప్పటికే మొదటి దశలో పూర్తి చేసి గృహ ప్రవేశాలలు కూడా చేయ డం జరిగిందని.. అదే స్ఫూర్తితో మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు సంబంధించి నివేదికలను సంపూర్తి చేయాలన్నారు. ఈ కేవైసీ ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. క్యాంపులో సర్జరీలు అవసరమైన వారికి ఏయే ఆసుపత్రులకు రెఫర్ చేశారు? ఎన్నింటికీ ఆరోగ్యశ్రీలో ఎంట్రీ అయ్యాయి ? ఎన్ని సర్జరీలు పూర్తయ్యాయి ? ఇంకా ఎన్ని ఈ కేవైసీ పెండింగ్ వున్నాయి అనే అంశాలపై ఎంపిడివోలతో సమీక్షించారు. వారాంతపు ప్రగతిలో వెనుకబడిన ఎంపిడివోలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ యాప్ డౌన్ లోడ్, జగనన్న చేయూత, విద్యాదీవెన, వసతి దీవెన, వాహన మిత్ర, నేతన్న నేస్తం మొదలైన పథకాలకు సంబంధించిన లబ్దిదారుల అక్నా లడ్జ్మెంట్ డేటాపై సమీక్ష నిర్వహించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల స్థాయిలో సంతృప్త స్థాయిలో నిర్వహించాలని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులకు వెంటనే.. పరిష్కార మార్గాలను చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనలో భాగంగా.. విద్య, వైద్యం, పోషకాహారం, మహిళా శిశు అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంబంధిత శాఖలను పటిష్టం చేసి.. క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను సాధించేందుకు ఎంఎస్ఓలు, సిహెచ్ఓ లు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో.. పోలింగా స్టేషన్ల వారీగా సమస్యలను క్లియర్ చేయాలని.. ఈ సమయంలో అయినా ఎన్నికల నిర్వహించేలా.. పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల సదుపాయాలను సంసిద్ధం చేయా లని.. తహశీల్దార్లను ఆదేశించారు. సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంక టేశ్వర్లు, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్‌రెడ్డి, తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, సిహెచ్‌వోలు, ఎంఎస్‌వోలు, సంబందితశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లు... ఎన్నేళ్లు... ఈ కన్నీళ్లు...?

అన్నమయ్య డ్యాం బాధితులను ఆదుకోండి

రిలే నిరాహారదీక్ష చేపట్టిన జనసేన నాయకుడు అతికారి దినేష్

రాయచోటి అక్టోబర్ 30, ప్రభాతవార్త

రాయచోటి పట్టణం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్నాళ్లు ఎన్నేళ్లు ఈ కన్నీళ్లు కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ యువ నాయకుడు అతికారి దినేష్ సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అన్నమయ్య ప్రాజెక్ట్ వరద బాధితులకు తోడుగా జనసేన పార్టీ పిలుపు మేర ఎన్నాళ్ళు-ఎన్నేళ్ళు-ఈ కన్నీళ్ళు కార్యక్రమం రాజంపేట జనసేన యువనాయకుడు అతికారి దినేష్ అధ్యక్షతన రాయచోటి కలెక్టర్ కార్యాలయం దగ్గర ఒక్కరోజు రిలే నిరహర దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ అన్నమయ్య జలాశయం కొట్టుకుపోయి ప్రాణ, ఆస్తి నష్టం జరిగి దాదాపు 40 మంది వరకు మరణించారని,వేలాది పశువులు చనిపోయాయని ఈ సంఘటన జరిగి రేపు నెల 19 వ తేదికి దాదాపు రెండేళ్లు పూర్తి అయ్యి మూడవ సంవత్సరం పడుతుందని భూములలో ఇసుక మేటలు ఏర్పడి భూములు కొల్పాయారని ఎవరి భూములు ఎక్కడ అని తెలియని పరిస్థితి ఏర్పడిందని సర్వే చేస్తామని చెప్తున్నారు తప్ప ఇంతవరకు చేయించలేదని ప్రభుత్వం ఎలాంటి సదు పాయాలు కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. నష్టం జరిగిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులను గాలికి వదిలేసిన విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడమే ఈ సభ ఉద్దేశ మన్నా రు. చలనం లేని ఈ వైసీపీ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించే కార్యక్రమమే ఎన్నాళ్ళు-ఎన్నేళ్ళు-ఈ కన్నీళ్ళు అని జనసేన నాయకుడు అతికారి దినేష్ తెలి య జేశారు. అన్నమయ్య ప్రాజెక్టు బాధితులకు సంపూర్ణ పరిహారం అందిం చేలా చెయ్యడం కోసం పోరాడుతున్నామన్నారు. ఈ వేదికగా అన్నమయ్య డ్యామ్ బాధితులకు న్యాయం చెయడం కోసం జనసేన నాయకులు, టీడీపీ నాయకులు, జనసేన శ్రేణులు బాధితులతో, ప్రజలతో కలిసి బలంగా పోరాడ తామని తెలియజేశారు. జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్,ముఖరం చాన్, రాయచోటి జనసేన ఇంచార్జ్ హాసన్ బాషా,తాతంశెట్టి నాగేంద్ర,వివేక్ బాబు, టీడీపీ రాజంపేట ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు,అన్నమయ్య జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు,టీడీపీ రాయచోటి ఇంచార్జ్ అర్. రమేష్ కుమార్ రెడ్డి, టిటిడి మాజీ పాలకమండలి సభ్యుడు సుగావాసి ప్రసాద్ బాబు,పంతెమ్గాని నరసింహ ప్రసాద్,మరికొందరు టీడీపీ నాయకులు జనసేన నాయకులు పెద్ద ఎత్తున అతికారి దినేష్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గుగ్గిళ్ళ నాగర్జున,కొట్టే మణేమ్మ,యెద్దల విజయ సాగర్, కొట్టే శ్రీహరి, రెడ్డిరాణి, సిద్దవటం సర్పంచ్ ప్రతినిధి ఓబుళయ్య, ఉప సర్పంచ్ హిదాయతుల్లా, పోలిశెట్టి శ్రీనివాసులు, మోడెమ్ నాగరాజు, మునిస్వామి, భాబి, మౌలాన, జగన్మోన్ రెడ్డి పాల్గొన్నారు.

సబ్ కలెక్టరేట్ స్పందనలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ఆర్డీఓ ఎదుట పురుగుల మందుతాగిన బాధితుడు

మదనపల్లె, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

న్యాయం జరగలేదంటూ ఓ బాధితుడు సబ్‌కలెక్టరేట్‌లో జరుగుతున్న స్పందనా కార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనను చూసిన అధికారులు ఒక్కసారిగా విస్తుపోయారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితుని కథనం మేరకు వివరాలిలావున్నాయి. మదనపల్లె నియోజకవర్గంలోని రామసముద్రం మండలం అదే గ్రామానికి చెందిన ఆంజినేయస్వామి కాలనీ నందు నివాసం ఉన్న తలారీ శ్రీరాములు కొన్నేళ్ళుగా ఇంటిస్థలం కోసం మండల రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకొన్నాడు. అధికారులు స్పందించకపోవడంతో జిల్లా కలెక్టర్, ఆర్డీఓలకు సైతం గతంలో స్పందనలో విన్నవించుకోవడం జరిగిందన్నారు. గ్రామ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో చిన్నపాటి గుడిసె ఏర్పాటు చేసుకొని నివాసం ఏర్పరచుకొన్నాడు. ఆస్థలంలో ఉన్న గుడిసెను అదే గ్రామానికి చెందిన చెంబకూరు శీన, నారాయణస్వామి, బిక్కపల్లె శీన, శివశంకర్‌లు దౌర్జన్యంగా స్థలం మాది అంటూ నివాసం ఉన్న గుడిసెను కూల్చివేసి దౌర్జన్యం చేశారని పేర్కొన్నారు. ఎలాంటి స్థిరాస్తులు లేని తనకు కూలిపనిచేసుకొని గుడిసెలో భార్యతో కలసి నివాసం ఉన్నానన్నాడు. న్యాయం కోసం సోమవారం సబ్‌కలెక్టర్‌లో జరుగుతున్న స్పందనాకు విచ్చేసి ఆర్డీఓకు విన్నవించుకోవడం జరిగిందన్నారు. విచారణకు ఆర్డీఓ ఆదేశిస్తానని చెప్పడంతో అక్కడే వెంట తెచ్చుకొన్న పురుగుల మందును బాధితుడు తలారీ శ్రీరాములు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం 108లో జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఆర్డీఓ రెవెన్యూ అధికారులను విచారణకు ఆదేశించారు. ఏది ఏమైనా సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో బాధితుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డడం మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో సంచలనం కలిగించింది.

సంక్షేమ సారథి మరోసారి ముఖ్యమంత్రి కావాలి

జగనన్న పథకాలకు ప్రజలు బ్రహ్మరథం

ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాలతో లబ్దిపొం దిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం నెల్లూరు రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ మునిసిపాలిటీ అధ్యకులు గుర్రం పాటి సుందరరామిరెడ్డి, బద్వేలు మండల అధ్యక్షలు పోకల మల్లేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బద్వేలు మున్సిపాలిటీ మండల పరిధిలోని సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు పలువురు వైసీపీ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి, గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ సంక్షేమ సారథిగా ఉన్న ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసు కోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి దాదాపుగా 3లక్షల కోట్ల సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వారు ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలతో ప్రతి కుటుంబం లబ్దిపొందిందన్నారు. తమ పరిధిలోని 50 కుటుంబాల వద్దకు వాలంటీర్లు వెళ్లి ఎంతో ఓపికతో వారిని పలకరిస్తూ, 2014లో చంద్రబాబు ప్రభుత్వం, 2019లో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి ఇద్దరినీ బేరీజు వేసుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని ఇంటింటికి వెళ్లి ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరిందో తెలియజేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందని వారు తమ అభిప్రాయాలను అందులో పొందుపరచాలని, బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వ ర్తించాలని వాలంటీర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ గోపాల్ రెడ్డి, అడా చైర్మన్ గురుమోహన్, వైసీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, జడ్పీటీసీ పోలి రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బిజివేముల రామసుబ్బారెడ్డి, బంగారు శీనయ్య, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నాగం సుబ్బారెడ్డి, స్టేట్ డైరెక్టర్ అల్లాబకాష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, రిటైర్డ్ ఎంప్లాయ్ వెంకటేశ్వర్లు, అంబవరం వెంకటేశ్వర్‌రెడ్డి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దోపిడీ తప్ప అభివృద్ధి లేదు

టిడిపి, జనసేన కమిటీ సమన్వయ కమిటీ సమావేశంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో శాండ్, మైన్, వైన్ దోపిడీ తప్ప అభివృద్ధి ఏమాత్రం లేదని టీడీపీ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్తానిక శ్రీనివాస రెసిడెన్సీలో ఉమ్మడి కడప జిల్లా తెదేపా, జనసేన కమిటీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. సీఎం సొంత జిల్లాలో అభివృద్ధి లేదని వ్యవస్థలన్నీ కూలిపోయాయయని ఆయన ధ్వజ మెత్తారు. జిల్లాలో ఆయనకు లెఫ్ట్, రైట్ దోచుకునే వారు తయారయ్యారని వారిని ఎదుర్కొంటామన్నారు. ఏపీని కాపాడేందుకు టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు లింగారెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, బీటెక్ రవి, రమేష్‌కుమార్‌రెడ్డి, హరిప్రసాద్, అమీర్‌బాబు, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, షేక్ నయాత్ కమల్, తాతంశెట్టి నాగేంద్ర, చాంద్, సురేష్‌బాబు, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొని ప్రసంగించారు.

టీడీపీ-జనసేన సమన్వయ సమావేశంలో వి.ఎస్.అమీర్‌బాబు

రానున్న ఎన్నికల్లో కలిసి కట్టుగా పోరాటం చేస్తామని టీడీపీ-జనసేన సమన్వయ సమావేశంలో తెదేపా కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయం తీసుకోవాలన్నారు. ధర్నాలు, ఇతర ప్రతి కార్యక్రమాల్లో కలిసి కట్టుగా పాల్గొనాలని సూచించారు. జనసేన ప్రతి కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు. ఇంకా భవిష్యత్తు పైన అనేక కీలక అంశాలపై చర్చిస్తామన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

- స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కడప క్రైం, అక్టోబరు 30, ప్రభాతవార్త

జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైం బారిన పడ్డ బాధితులు పిర్యాదు ఏరకు సంబంధిత పోలీసు అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజలకు సైబర్ క్రైంకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ డబ్ల్యూడ్యూడబ్ల్యూ.సైబర్‌క్రైం.గో.ఇన్ ద్వారా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో మరియు టోల్ ఫ్రీ నంబరు 1930కి ఫిర్యాదు చేయొచ్చని ప్రనజలకు ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సూచించారు.

పంట పొలాలను ధ్వంసం చేస్తున్న ఏనుగులు

- పంట పొలాలను ధ్వంసం చేస్తున్న ఏనుగులు
- ఫారెస్ట్ అధికారులు పట్టించుకోలేదని ఆరోపిస్తున్న రైతులు

ఓబులవారిపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త

ఓబులవారిపల్లి మండల పరిధిలోని శేషాచల అడవులైన గాజుల, వై.కోట, బాలరెడ్డిపల్లె ప్రాంతాల్లో ఏనుగులు మంద సంచరించడంతో ఇప్పటికే గత వారం రోజులుగా బాలరెడ్డిపల్లె, వై.కోట ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలలో ఏనుగులు బీభత్సం చేసి అరటి తోటను ధ్వంసం చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఫారెస్టు అధికారులు చర్యలు తీసుకొని కొన్ని ప్రాణుల నుంచి పంట పొలాలను కాపాడాలని రైతులు వాపోతున్నారు. ఫారెస్టు అధికారులు చర్యలు తీసుకొని వన్యప్రాణులు పంట పొలాల్లోకి రాకుండా చూడాలని కోరారు.

టమోటా మార్కెట్ కూలి హత్య?

ఆత్మహత్యగా చిత్రీకరించిన వైనం!

మదనపల్లెక్రైం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో టమోటా మార్కెట్ కూలీని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కలకడ మండలం సింగనవడ్డీపల్లెకు చెందిన రమణ కుమారుడు వెంకటశివ(44) భార్య రమణమ్మ ఏడాది క్రితం జీవనోపాధి నిమిత్తం మదనపల్లెకు వచ్చారు. అప్పటి నుంచి రామిరెడ్డి లేవుట్‌లో నివాసం ఉంటూ టమోటా మార్కెట్ యార్డులో కూలీ పనులు చేస్తున్నారు. సోమవారం వెంకటశివ అనుమానాస్థితిలో మృతి చెందగా భార్య రమణమ్మ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్ళింది. వెంకటశివ కుటుంబీకులు అతని ఒంటిపై గాయాలు ఉండడంతో అనుమానం వ్యక్తంచేస్తూ ఒకటవ పట్టణ పోలీసులకు పోన్‌ద్వారా ఫిర్యాదు చేశారు. సిఐ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఇదిలా ఉండగా వెంకట శివను భర్యా రమణమ్మ ప్రియుడితో కలసి హత్య చేయించినట్లు అనుమానాలు ఏర్పడుతున్నాయి. ఈకోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్ల తెలిసింది.

కర్నూలులో జోనల్‌స్థాయి సీఫుడ్ ఫెస్టివల్

పోస్టరు విడుదల చేసిన కలెక్టర్ విజయ్‌రామరాజు

కడప అక్టోబర్ 30, ప్రభాతవార్త

నవంబర్ 3, 4, 5వ తేదీల్లో కర్నూలులోని రావూరి గార్డెన్స్ లో నిర్వహిస్తున్న జోనల్ స్థాయి రొయ్యలు, చేపల ఫుడ్ ఫెస్టివల్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్ నందు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జిల్లా మత్స్య శాఖ అధికారి ఈ.ఎస్.వి. నాగలింగాచార్యులుతో కలిసి రొయ్యలు, చేపల ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రొయ్యలు, చేపలలో ఉండే పోషక విలువల గురించి, వాటి వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలందరికీ తెలిపేందుకు నవంబర్ 3, 4, 5వ తేదీల్లో కర్నూలులోని రావూరి గార్డెన్స్ లో జోనల్ స్థాయి (ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల స్థాయిలో) ఫుడ్ ఫెస్టివల్ జరగనుందన్నారు. ఈ సీఫుడ్ ఫెస్టివల్ ను జిల్లా ప్రజలు సందర్శించి చేపలు, రొయ్యలను ఆహారంగా ఉపయోగించడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

వేగం కన్నా.. ప్రాణం మిన్న

– రాజంపేట డీఎస్పీ చైతన్య

ఓబులవారిపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త

వేగం కన్నా మనిషి ప్రాణం ఎంతో విలువైందని రోడ్డు ప్రమాదాల డ్రైవర్లు తస్మాత్ జాగ్రత్త అని రాజం పేట డీఎస్పీ చైతన్య సూచించారు. సోమవారం స్థానిక ఏపీఎండీసీ సభ ప్రాంగణంలో డ్రైవర్లు స్థానిక ఎక్సో పర్టర్లు ముగ్గురే వ్యాపారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వాహనదారులు తప్పకుండా రోడ్డు నియమ నిబంధనలు పాటించా లన్నారు. వాహనా లకు చెందిన రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో పోలీసులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా స్టాపర్ బోర్డులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు లౌక్యంగా ఉండాలని సమస్యలపై వచ్చిన ఫిర్యాదు దారులతో పోలీసులు స్నేహపూర్వకంగా మాట్లాడి చిరునవ్వుతో వారి సమస్యలను స్వీకరించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కార మార్గాలు చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు సీఐ మధుసూదన్‌రెడ్డి, ఏపీఎండీసీ సీపీఓ సుదర్శన్‌రెడ్డి, ఓబులవారిపల్లి ఎస్సై శ్రీకాం త్‌రెడ్డి, ఏపీఎండీసీ ఎస్సై స్థానిక కార్మిక నాయకులు డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

20 మంది విద్యార్థులకు ఆర్థిక సాయం

ఓబులవారిపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త

ఓబులవారిపల్లె ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మూగా శారద ఫౌండేషన్ ద్వారా రూ.లక్ష చెక్కును విద్యార్థులకు అందజేశారు. ప్రతి సంవత్సరం మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి ఫౌండేషన్ ద్వారా శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ నిర్ణయించి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి రుషి ఇంగ్లీష్ మీడియం స్కూలు కరస్పాండెంట్ యువ రాజ, రమణయ్య, రాజునాయక్, చలపతి, శ్రీనివాసులు, మల్లేశ్వరి, రాధాకృష్ణ, విద్యార్థులు రాణి, పలువురు పాల్గొన్నారు.

బెనర్జీపై దాడి కేసులో ప్రవీణ్ ప్రమేయం లేదు

మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త

బెనర్జీపై దాడి కేసులో టిడిపి ఇంచార్జి ప్రవీణ్ ప్రమేయం ఒక్క శాతం కూడా లేదని టిడిపి నాయ కుని ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతోనే కేసు నమోదు చేశారని మాజీ ఎమ్మె ల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలి పారు. సోమవారం నెహ్రూ రోడ్డు లోని తన కార్యాలయంలో విలేకరులతో సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వైసిపి కార్యకర్త బెనర్జీపై దాడి చేసిన భరత్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా జరిగిందని, ఇందులో ఎలాంటి కుట్ర లేదన్నారు. బెనర్జీకి రక్త గాయాలు కాగా ఆసుపత్రికి చేర్చటం జరిగిందని, మెరుగైన చికిత్స కోసం హైదరా బాద్ తరలించారన్నారు. భరత్ కూడా ముందుగా కొడవలి తీసుకొని రాలేదని, ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగి కొడవలితో దాడి చేశాడన్నారు. దాడి జరిగిన తర్వాత కూడా భరత్, బెనర్జీనీ అక్కడ నుండి వెళ్ళమని చెప్పాడని, హత్య చేయాలని ఉద్దేశం ఉంటే అలా చేయడన్నారు. బెనర్జీని హతమార్చేందుకు కుట్ర చేశారని కుట్రలో టిడిపి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఉన్నాడని కేసులు పెట్టడం జరిగిందన్నారు. ప్రవీణ్‌కు ఈ సంఘటన జరుతుందని ముందుగా తెలియదని, ఉద్దేశపూర్వకంగానే ప్రవీణ్ కుమార్ రెడ్డిని కేసులో ఇరికించారన్నారు. వైసిపి నాయకులు ప్రవీణ్ ప్రమేయం ఉందని మాట్లాడటం సమంజసం కాదన్నారు. ప్రత్యక్ష సాక్షుల సమాచారం మేరకు అనుకోకుండా జరిగిన సంఘట నలా తెలుస్తోందన్నారు. టిడిపి ఇంచార్జికి దాడికి సంబంధం లేదని, లేని వ్యక్తిని కేసుల్లో ఇరికించటం సబబు కాదన్నారు. ఈ ఘటనలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారించి దోషులపై మాత్ర మే కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్‌కు 100రోజులు

ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 30, ప్రభాతవార్త

పట్టణంలో అన్న క్యాంటీన్ సేవ లు 100 రోజులు పూర్తి చేసుకోవడం ఆనందకరమని, ప్రజల ఆదరాభి మానాల వల్లనే ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరుగుతున్నదని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు అన్నారు. సోమవారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని అన్న క్యాం టీన్ లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రొద్దుటూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి, 100రోజుల పాటు ప్రజల ఆకలి తీర్చడం ఆనం దంగా ఉందని, ప్రస్తుతం క్యాంటీన్, 2 మొబైల్ క్యాంటీన్ ల ద్వారా రోజు (ఆది వారం మినహా) దాదాపు 4000 మంది ఆహారం స్వీకరిస్తున్నారని, ప్రస్తుతం మరో మొబైల్ క్యాంటీన్ ప్రారంభించామని, మరో 1000 మందికి కూడా ఆహారం అంది స్తామని వివరించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత అనుమతి లభిస్తే క్యాంటీన్ కొనసాగిస్తా మన్నారు.

ముద్దాయిలను హాజరు పరచమనడం హాస్యాస్పదం

– టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 30, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరులో వైసీపీ ప్రధాన కార్యకర్త బెనర్జీపై జరిగిన దాడి హత్యాయత్నం ఘటన అందరికీ తెలిసిందే. సోమవారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి జీవీ ప్రవీణ్ కుమార్‌రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డిని సీఐ ఇబ్రహీం హైదరాబాదులో అదుపులోకి తీసు కొని కడపకు తరలించినట్లు అనారోగ్యంగా ఉండడం వల్ల తన కొడుకు వద్ద ఉన్న తనను అన్యాయంగా కేసులో ఇరికించే ప్రయత్నంలో భాగంగా కడపకు తరలించారని ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య కారణంగా తాను తన కొడుకు దగ్గర ఉన్నానని చెప్పినా తన్న సీఐ హైదరాబాదు నుంచి కడపకు తరలించి ముద్దాయిలను హాజరుపరచమని తనను అడుగుతున్నట్లు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. తనకు ఈ కేసులో ఎటువంటి సంబంధం లేదన్నారు. తనను అన్యాయంగా పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని ముద్దాయిలను హాజరుపరచమని ముద్దాయిలు ఎక్కడున్నారో తనకు తెలుసంటూ ప్రశ్నించడం ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో తనను అనవసరంగా ఇరికిస్తున్నారన్నారు. ఘటన జరిగిన సమయంలో ప్రవీణ్ రెడ్డి కోగటంలో ఉన్నట్లు తెలిఏపారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన మామ ప్రతాప్‌రెడ్డికి ఏదైనా జరిగితే అందుకు పోలీసులు జవాబుదారి తీసుకుంటారా అని ప్రశ్నించారు. మా కుటుంబ సభ్యులకు ఏమైనా జరిగితే అందుకు పోలీసువారిదే బాధ్యత అన్నారు.

ప్రజల గుండెల్లో చంద్రబాబు



కడప వైద్యవిభాగం, అక్టోబరు 30, ప్రభాతవార్త

మాజీ సీఎం తెదేపా జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉన్నారని తెదేపా కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, యువ నాయ కులు మన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం కడప నగరంలోని 37వ డివిజన్ ఇన్‌ఛార్జి జాకీర్ హుసేన్, డా.అసోసియేషన్ కార్యదర్శి నషీవుద్దీన్‌ల ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతోందని ప్రశ్నించిన వారిపై కేసులు బనాయించడం జరుగుతోందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా భూస్థాపితం కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శంకర్‌రెడ్డి, ఆదిల్, మాజీ సర్పంచ్ వెంకటేష్, మైనార్టీ కార్యదర్శి నాసర్ అలీ, జయరాంరెడ్డి, ఓబుల్ రెడ్డి, పిచ్చయ్య, బాబా ఫకృద్దీన్, మామిళ్ల శివ, చిప్పగిరి శీను, ఫజల్, సాదక్, వసీం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరి ప్రాణదానం

బద్వేలు అర్బన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం వలన మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని దివ్య హాస్పటల్ డాక్టర్ దివ్యశ్రీ అన్నారు. సోమవారం దివ్య హాస్పటల్‌లో ఓ మహిళకు ఏబీ పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో పి. మహేంద్ర అనే యువకుడు బ్లడ్ డోనర్ గ్రూపు ద్వారా తెలుసుకుని రక్తదానం చేసి ఆ మహిళను ప్రాణపాయం నుండి కాపాడాడ. ఆపదలో ఉన్నవారికి రక్తదాత ఇలాంటి రక్తదానం చేయడం అభినందనీయమని ఆమె కొనియాడారు. అలాగే రక్తదానం చేయడంలో ఎలాంటి అపోహలకు గురికారాదని, మనం చేసే రక్తదానం ఇతరులకు ప్రాణదానం అవుతుందన్నారు. కార్యక్రమంలో బ్లడ్ డోనర్ అడ్మిన్‌లు రాఘవ, నాగేష్ పాల్గొన్నారు.

రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించాలి

– తహసీల్దార్ పుల్లారెడ్డి

ఓబులవారిపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త

ఓబులవారిపల్లె మండలంలో రెవెన్యూ పరమైన సమ్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను తహసీల్దారు పుల్లారెడ్డి హెచ్చరించారు. అందులో భాగంగా సోమవారం స్పందన సమస్యలు స్వీకరించి పరిష్కార మార్గాలు చూపాలని సంబంధిత అధికారులకు బదలాయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పీర్‌ముస్నీ, డీటీ రామమోహన్, ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

5నెలల్లో అభివృద్ధి పనులు ప్రజలకు చూపిస్తాం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో ప్రధాన సమస్యలుగా ఉన్న త్రాగునీరు మురుగునీటి కాలువల ఆధునీకరణ త్రాగునీటి కొత్త పైపులైను పనులలో భాగంగా ఇప్పటికే త్రాగునీటి సమస్య పూర్తి చేశామని మరో ఐదు నెలలలో మిగిలిన రెండు పనులలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు చూపిస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మురుగునీటి కాలువల ఆధునీకరణ చేయకపోవడం పైపులైను మార్చకపోవడం వల్ల దోమల సమస్య అధికమైందన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ఈ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు పట్టణంలో సుమారు 72 కిలోమీటర్ల చిన్న కాలువలు ఐదు ప్రధాన కాలువలను ఆధునికరించాల్సిన అవసరం ఉందన్నారు గతంలో ప్రధాన కాలువలను చేయడం లోతు పెంచడం లాంటి పనులు చేయకపోవడంతో వర్షం వచ్చినప్పుడల్లా మురుగనీరు రోడ్లపైకి వస్తుందన్నారు. కానీ వర్షం రాకతో వచ్చిన మురుగునీరును రోడ్లపైకి వస్తుందని ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రతిపక్షాలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు 160 కోట్లతో మురుగునీటి కాలువలు పనులు చేపట్టబోకుతున్నామని పేర్కొన్నారు కొత్తపల్లె పంచాయతీ వరకు కాలువలు పొడిగించి అక్కడ ఐదు ఎకరాలలో నీటి శుద్ధి కేంద్రం నిర్మించి ఆ నీటిని పంట పొలాలకు తరలిస్తామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో త్రాగునీటి సమస్యను అధిగమించామని తెలిపారు. 80 ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంకులను తొలగించి కొత్త వాటర్ ట్యాంకుల నిర్మా ణం చేపడుతున్నట్లు తెలిపారు అందులో భాగంగా పట్టణంలో 11 నూతన కులా యి కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం బస్టాండ్ నిర్మాణం పెన్నా నదిపై వంతెన వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నా యన్నారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనాథ్ రెడ్డి , ఈ చెన్నకేశవరెడ్డి మున్సిపల్ ఇంజనీర్ సాయి కృష్ణ ఏఈ దస్తగిరి రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ సి ఎస్ ఖాజా మొహిదీన్ కౌన్సిలర్లు వరికుటి ఓబులరెడ్డి పిట్టా బాలాజీ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి స్నూకర్ భాస్కర్ పాల్గొన్నారు.

ఎంపిపి శేఖర్‌యాదవ్‌ను సన్మానించిన వైసిపి నాయకులు



ప్రొద్దుటూరురూరల్ అక్టోబర్ 30, ప్రభాతవార్త

జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మూడోసారి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గా గెలవాలని కోరుకుంటూ సోమ వారం రామేశ్వరం చౌడేశ్వరి దేవి ఆల యం నుండి నందవరం చౌడేశ్వరి దేవి ఆలయం వరకు పాదయాత్ర సాగిస్తున్న ఎంపిపి శేఖర్ యాదవ్‌ను ప్రొద్దుటూరు జమ్మలమడుగు బైపాస్ రోడ్డు లోని రైల్వే స్టేషను వద్ద వైసీపీ నాయకులు పోతుల రమణ యాదవ్, ఆయన కుమారుడు రాఘవేంద్ర యాదవ్ శేఖర్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఆయన పాదయాత్ర సవ్యంగా సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతో కలిసి కాసేపు పాదయాత్ర చేసి ఆయన పాదయాత్రకు సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో నంగనూరు పల్లె వైసీపీ నాయకులు యాలం శంకర్ యాదవ్,6 వార్డు వైసీపీ ఇన్చార్ పంగ సురేష్ యాదవ్. భావనా సహకార సంఘం అధ్యక్షుడు రమ ణయ్య యాదవ్, ధనుంజయ్ యాదవ్,రవి పాల్గొన్నారు.

నా బిడ్డ బెనర్జీకి న్యాయం చేయండి

బెనర్జీ తల్లి రామేశ్వరం బుజ్జమ్మ వేడుకోలు

ప్రొద్దుటూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త

'కష్టం చేసుకొని బ్రతికేటోళ్లం. నాకొడుకు బెనర్జీ పై హత్యాయత్నం చేశారని చావుబ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్నాడని చికిత్స కు 30 లక్షలు ఖర్చు అవుతుంది తెలిపారని మాకు అంత శక్తి లేదని నా బిడ్డకు న్యాయం చేయాలని బెనర్జీ తల్లి రామేశ్వరం బుజ్జమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మీ విలేకరులతో మాట్లాడుతూ తన బిడ్డ బెనర్జీ పై జరిగిన హత్యాయత్నం పై కన్నీటి పర్యంతం అయ్యారు. తన కొడుకు మీద ఎందుకు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడో టిడిపి ఇంచార్జి ప్రవీణ్ జవాబు చెప్పాలన్నారు. తన బిడ్డ కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారని శనివారం జరగబోయే బస్సుయాత్ర కు ఆటంకం కలిగించాలని దాడికి పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అనుచరులు భరత్, రాము అను వ్యక్తులు తన బిడ్డపై ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. కులం తక్కువ వాళ్లకు రాజకీయాలెందుకు అ ని తరచూ అనేవాళ్లని ఆరోపించారు. కక్షపూరితంగా ఈ దాడికి పూనుకున్నారని అన్నారు. తన బిడ్డ ముఖ్య మంత్రి జగన్కు వీరాభిమాని అని వారంనుండి ఈ ఘాతుకానికి ప్రణాళిక తయారైందని అన్నారు. తనకు న్యాయం చేయాలని రామేశ్వరం బుజ్జమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాధితుడి తండ్రి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కరువు నివారణ చర్యలు శూన్యం : సిపిఎం

కడప ప్రభాతవార్త

కడప అర్బన్ వైసిపి ప్రభుత్వానికి రాజకీయ ఎజెండా తప్ప ప్రజల అజెండా లేదని, 65 శాతం ఉన్న అన్నదాతల కన్నీటి ధారలు తెలియాలంటే ప్రజాప్రతినిధులు పల్లెబాట పట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కరువు నివారణ చర్యలు చేపట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందా యని విమర్శించారు. చినుకులు లేక కర్షకుల బతుకులు చిద్రమయ్యాయని తెలిపారు. పచ్చని పంటలకు నీటి తడులు అందక మాడిపోతున్నాయని, అన్నదాత దుర్భర పరిస్థితుల్లో అండగా నిలవాల్సిన సర్కారు భరోసా పట్టించుకోక రైతుల బాధలు అరణ్యరోదనగా మారాయి అన్నారు. కష్టాల కొగిట్లో రైతులు పుట్టెడు దుఃఖంలో అన్నదాతల ఆర్తనాదాలు కన్నీటి ధారలు ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు.

జ్ఞానభారతి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

చాపాడు అక్టోబర్ 30, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నక్కల దిన్నే రోడ్డులో ఉన్న జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలపై చర్య లు తీసుకోవాలని రాయలసీమ స్టూడెంట్ ఆర్గనైజేషన్ నాయకులు జగన్ సోమవారం మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నియమనిబంధనలకు వ్యతిరేకంగా అర్హత లేని బోధన సిబ్బందితో విద్యార్థులకు చదువులు బోధించ డంతో పాటు, మౌలిక వసతులు సరిగా లేవని, విద్యార్థులను పాఠశాలకు తీసుకు వచ్చే బస్సులకు సహాయకుడు లేకుండా తరలించడం,అదే పాఠశాల యందు ఓపెన్ స్కూల్ పరీక్ష కేంద్రం నిర్వహించడం సరైనది కాదన్నారు. కావున అధికా రులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు ఈయన వెంట లింగమయ్య, నరసింహ పాల్గొన్నారు.

జగన్ తిరిగి సీఎం కావాలి రాచమల్లు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టాలి

ప్రొద్దుటూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ వారి గౌరవాన్ని పెంచుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి సీఎంగా రావాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించాలని మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ పేర్కొన్నారు సోమవారం నుండి శుక్రవారం వరకు స్థానిక రామేశ్వరంలోని చౌడేశ్వరి దేవాలయం నుండి నందవరం చౌడేశ్వరి దేవాలయం వరకు ఆయనతోపాటు 100 మంది వైసీపీ శ్రేణులు పట్టిన పాదయాత్రను స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ముందుగా చౌడేశ్వరి దేవికి పూజలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తూ వారి గౌరవాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు అన్నారు. బడుగు బలహీన వర్గాలకు భవిష్యత్తులో బంగారు బాటలు వేయాలంటే తిరిగి జగనే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ప్రభుత్వం లేని కారణంగా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయలేకపోయారన్నారు రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రొద్దుటూరు అభివృద్ధి పరుగులు పెడుతుం దన్నారు. ప్రొద్దుటూరులో బడుగు బలహీన వర్గాలకు భవిష్యత్ కావాలంటే తిరిగి ఎమ్మెల్యే రాజమల్లు శివప్రసాద్ రెడ్డి ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సంకల్పాన్ని కోరుతూ నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారి దగ్గరకు పాదయాత్ర చేస్తున్నామన్నారు. ఈ మహోన్నత కార్యక్రమానికి ప్రజలు బడుగు బలహీన వర్గాలు ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ మోపూరి ప్రశాంతి ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగేశ్వర్ రెడ్డి కౌన్సిలర్ వరుకుటి ఓబులరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ కాజా వైసిపి నాయకులు పాలగిరి కాజా మరియు వైసీపీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కడప జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు

మైదుకూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త

నేడు జిల్లా వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితుల వలన పైర్లన్ని ఎండిపోతున్నాయని జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లోని వివిధ రకాల పైర్లు వరి,మొక్కజొన్న, మిరప, మినుము మొదలగు పంటలన్నీ తీవ్రంగా దెబ్బతింటున్నాయి కాబట్టి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని మైదుకూరు బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బారాయుడు అన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన అనేక చెరువులు మరియు కడప, కర్నూల్ కాలువ కింద వరి ఈసారి చాలా తక్కువగా సాగు అయినదని వడ్లు మంచి రేటు ఉండడంతో ఎక్కువ మంది రైతులు వరివేయాలని వరి నార్లు పోసుకున్నారు. కానీ వర్షాలు చాలా తక్కువగా పడటం వలన వరి నాట్లు వేయలేక నార్లన్నీ కూడా పశువులను మేపారు. కొంతమంది రైతులు బోర్ల కింద వరి సాగు చేశారు. వర్షాలు తక్కువగా ఉండటం వలన తీవ్రమైన తెగుళ్లు వ్యాపించినవి. తద్వారా రైతుకు ఖర్చు పెరిగి దిగుబడి తగ్గే ప్రమాదం ఏర్పడిం దన్నారు. నేడు ఉన్న దుర్భిక్ష పరిస్థితుల వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి కడప జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి పంట నష్ట వివరాలు సేకరించి కరువు మండలగా ప్రకటిస్తే వచ్చేటువంటి ప్రతి ప్రభుత్వ సహాయము ప్రతి రైతుకు వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని మాచనూరు సుబ్బారాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

డోర్ డెలివరీ మాసోత్సవాలు విజయవంతం చేయండి

డిపో మేనేజర్ కె. శ్రీనివాసరావు

మైదుకూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఏపీఎస్ ఆర్ టి సి డోర్ డెలివరీ మాసోత్సవాలల్లో భాగంగా అక్టోబర్ 26వ తేదీ నుండి నవంబర్ 25వ తేదీ వరకు నెల రోజులపాటు జరుగునని మైదుకూరు డిపో మేనేజర్ కె.శ్రీని వాసులు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా మైదుకూరు డిపో నందు పనిచ

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్యం

– సర్పంచ్ సురేంద్రనాథ్‌రెడ్డి

కలికిరి, అక్టోబరు 30, ప్రభాతవార్త:

రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్యం ప్రభుత్వం అందిస్తున్నట్లు చీకటిపల్లె పంచాయతీ సర్పంచ్ సురేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చీకటిపల్లె పంచాయతీ రంగనాథపురం ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో స్థానిక సర్పంచ్ సురేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పీలేరు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అదే విధంగా పార్లమెంటు సభ్యులు వెంకట మిథున్‌రెడ్డి, వాల్మీకిపురం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలందరూ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరంలో వైద్యసేవలు పొంది ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఎంపీడీవోగంగయ్య మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరంలో 302 మందికి వైద్యాధికారులు వైద్యసేవలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పారపట్ల సర్పంచ్ అరుణ, కార్యదర్శి తిమ్మూరెడ్డి, మేడికుర్తి ఆసుపత్రి వైద్య సిబ్బంది భారతి, సందీప్, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్‌ఎంలు సరిత, పార్వతి, ఎంఎల్‌హెచ్‌పీలు, సచివాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కలికిరిలో మాజీ సీఎం కిరణ్‌కు ఘన స్వాగతం

కలికిరి, అక్టోబరు 30, ప్రభాతవార్త:

కలికిరి మండలానికి సోమవారం విచ్చేసిన ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ సంఖ్యలో వాహనాలతో వెళ్లి మాజీ సీఎంను కలికిరి తీసుకొచ్చారు. పలువురు నాయకులు, కార్యకర్తలు కలిశారు. మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ సీఎం పర్యటనలో ఎలల్మీకిపురం సీఐ సురేష్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు. ఇందులో వాల్మీకిపురం ఎస్సై నాగేశ్వరరావు, కలికిరి ఏఎస్సై మధుసూదన ఆచారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డప్పరెడ్డి, పీలేరు నియోజకవర్గం బీజేపీ ఇన్‌ఛార్జి నరేంద్రకుమార్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు పురుషోత్తం, కలికిరి మండలం బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు నరేష్, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నవంబరు చివరికి జగనన్న పక్కా ఇళ్లు పూర్తి

– హౌసింగ్ డీఈ శ్రీహరి

తంబళ్లపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణాలు నవంబరు నెలాఖరుకు పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ శ్రీహరి ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. సోమవారం ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు పూర్తియిన వివరాలు, కావాల్సినవి ఉన్నవి గుర్తించారు. వారిని త్వరగా నిర్మించుకునేలా చూడాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పనులను శరవేగంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుజాత, చక్రపాణిరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు శేషాద్రి, హిమబిందు, సురేఖ, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతలు పరిరక్షణ మా ప్రథమ సంకల్పం

– సీఐ మధు

తంబళ్లపల్లె, అక్టోబరు 30, ప్రభాతవార్త:

ములకల చెరువు సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల పోలీసు స్టేషన్ల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ మా ప్రథమ సంకల్పమని ములకల చెరువు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మధు తెలిపారు. సోమవారం ఆయన తంబళ్లపల్లె మెజిస్ట్రేట్‌ని గౌరవప్రదంగా కలిశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మారుమూల గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పాత నేరస్థులు కదలికలపై నిఘా పెంచి వారిలో సత్‌ప్రవర్తన కలిగి మంచి మార్గంలో నడిచేలా అవగాహన చేస్తున్నట్లు తెలిపారు. ఆయన నాలుగు మండలాల ఎస్సైలు లోకేష్‌రెడ్డి, గాయత్రి, రామాంజనేయుడు, రవీంద్రబాబు, ఏఎస్సై రెడ్డయ్య నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో కేబుల్‌వైర్ చోరీ

బి.కొత్తకోట, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

అన్నమయ్యజిల్లా బి.కొత్తకోట కస్పాలోని ఆదివారం రాత్రి వ్యవసాయ మోటార్ వద్ద ఉన్న కేబుల్‌వైర్ చోరీకి గురైంది. ఇందుకు సంబంధించిన పోలీసుల కథనం మేరకు బి.కొత్తకటకు చెందిన రైతు మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పొలంలో రెండు బోరుమోటార్లును ధ్వంసం చేసి దుండగులు కేబుల్‌వైర్ కత్తరించుకొని చోరీ చేవారు. మండలంలో మరో రైతుకు చెందిన వ్యవసాయ పొలం వద్ద కేబుల్‌వైరు చోరీకి గురైంది. ఇలా ఒకే రోజు మూడు చోట్ల చోరీకి గురవడంతో రైతులు పొలాల వద్ద కాపాల కాయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు రాత్రి సమయాల్లో గస్తీని పెంచి ఇలాంటి వరుస దొంగతనాలకు పాల్పడుతున్నముఠాను అరెస్టు చేయాలని రైతులు కోరుతున్నారు.

భవిష్యత్తుకు గ్యారంటిపై ప్రచారం చేయండి

మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్

మదనపల్లె, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

బాబు సూరిటి భవిష్యత్తుకు గ్యారంటిపై టిడిపి కార్యకర్తలు ఇంటింటా ప్రచారం వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. సోమవారం మదనపల్లె నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లతో భవిష్యత్తు కార్యాచరణపై ఆయన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటా ప్రచారం చేయడంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఓటర్ వెరిఫికేషన్ కూడా నిర్వహించాలన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.కార్యకర్తలే పార్టికి పట్టుకొమ్మలాంటివారన్నారు.

రోడ్డు ఆక్రమించినందుకు మహిళలు ధర్నా

మదనపల్లె, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

పట్టణ శివారు ప్రాంతంలోని బికెపల్లి వైఎస్ఆర్ కాలనీ నుంచి జగన్ కాలనీకి వెళ్ళే రోడ్డును ఆక్రమించారంటూ మహిళలు సోమవారం సబ్‌కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సుమారు వంద కుటుంబాలకు చెందిన నిరుపేదలకు జగన్‌కాలనీలో ఇండ్లు మంజూరు చేశారన్నారు. ఆ కాలనీకి వెళ్ళే ప్రధాన రహదారికి అడ్డంగా కొందరు భూ కబ్జాదారులు రాళ్ళు వేసి రహదారిని మూసివేశారన్నారు. దీంతో కాలనీకి వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అనంతరం రోడ్డు సమస్యపై కాలనీకి చెందిన మహిళలు ఆర్డీఓ ఎంఎస్.మురళికి ఫిర్యాదు చేశారు.

కెనరాబ్యాంకు సిఎస్ఆర్ నిధులతో డైనింగ్‌హాలు నిర్మాణం

మదనపల్లె, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

పట్టణంలోని పుంగనూరు రోడ్డు సమీపాన ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యార్థంగా కెనరాబ్యాంకు సిఎస్ఆర్ నిధులతో భోజనశాలను నిర్మించారు. సోమవారం ఈ భోజనశాలను హైదరాబాద్ సర్కిల్ కెనరాబ్యాంకు జనరల్ మేనేజర్ బి.చంద్రశేఖర్, రీజనల్ మేనేజర్ నాగరాజురావు, మదనపల్లె బ్రాంచ్ మేనేజర్ వై.శివకుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ తాను ఒకటి, రెండు తరగతులు ఇదే పాఠశాలలో చదవడం జరిగిందన్నారు. తన తల్లి ఇక్కడ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తుండడంతో విద్యాభ్యాసం ఇక్కడే కొనసాగిందన్నారు. సుమారు రూ.9లక్షల నిదులతో భోజనశాల నిర్మించడం పట్ల ప్రిన్సిపాల్ భవనేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

సీస్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించండి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నవంబర్ 3న నిర్వహించనున్న విద్యార్థుల సామర్యాల మదింపు(సీఎస్) పరీక్షలను నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారులు ఎం.ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్ కోరారుర. సోమవారం స్థానిక జడ్పిహైస్కూల్‌లనో మండల స్థాయి హెచ్ఎంలకు సిఎస్ పరీక్షలపై శిక్షణా కార్యక్రం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను మదింపు చేయుటకు దేశవ్యాప్తంగా మదింపు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, క్లస్టర్ రీసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

అండర్-19 బాస్కెట్‌బాల్ బాలికల విజేత అనంతపురం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

గత మూడు రోజులుగా 67వ రాష్ట్ర అండర్-19 బాస్కెట్‌బాల్ బాల, బాలికల పోటీలు జరుగుతున్నాయి. ఇందులో సోమవారం బాస్కెట్‌బాల్ బాలికల విభాగంలో అనంతపురం, బాలుర విభాగంలో ఈస్ట్ గోదావరి నిలిచినట్లు గేమ్స్ కార్యదర్శి జయరామయ్య తెలిపారు. ఈకార్యక్రమానికి మదనపల్లె మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కౌన్సిలర్ గిరిజాసాయిశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలక్రిష్ణమూర్తి, నాగరాజు, కార్యదర్శులు నరేష్‌బాబు, నాగరాజు, అజీమ్,ప్రసాద్‌నాయక్‌లు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

మదనపల్లెక్రైం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

అనంతపురం జిల్లా కదిరికి చెందిన వ్యక్తి మదననపల్లె సిటిఎం రైల్వేస్టేషన్‌కు కూతవేటు దూరంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. కదిరి రైల్వే ఎస్ఐ రహీం కథనం మేరకు కదిరికి చెందిన ఓ యువకుడు మదనపల్లెలోని నీరు గట్టువారిపల్లెలో గతకొంతకాలంగా చేతి మగ్గాలు నేస్తూ జీవిస్తున్నాడు. సోమవారం రైతుకిందపడి మృతి చెందాడు. ఆత్మహత్య కుగల కారణాలు తెలియాల్సి ఉంది.

4,5 తేదీలలో ప్రత్యేక ఓటర్లు నమోదు

కేవి.పల్లె, అక్టోబరు 30 ప్రభాతవార్తః

నవంబరు 4,5 తేదీలలో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు నరసింహులు తెలిపారు. ఈసందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మండలంలో కొత్త ఓటర్ల జాబితా ప్రదర్శించామన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేకున్నా, తప్పులున్నా అధికారుల వద్దకు వచ్చి సవరించుకోవాలన్నారు.

రాష్ట్ర వాల్మీకి ధర్మ సమాజ్ కమిటీ ఏకగ్రీవం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

రాష్ట్ర వాల్మీకి ధర్మసమాజ్ కమిటీ ఎంపిక ఏకగ్రీవమైనట్లు ఆసంఘ అధ్యక్షులు గంపల గంగరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో కమిటీని ప్రకటించారు. ఇందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షునిగనా మేకల విజయమోహన్, ఉపాధ్యక్షులుగా పూలకుట్ల హరి, క్రిష్ణమూర్తి, యువజన విభాగం అధ్యక్షునిగా టేకుపల్లె శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులుగా బొగ్గిటి క్రిష్ణమూర్తి, జిల్లా అధ్యక్షునిగి పిడుగు రఘునాథ్, ఉపాధ్యక్షునిగా మేకల వెంకటరమణాలను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంపల గంగరాజు మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర జల్లా కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన అవసరం

రామసముద్రం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని రామసముద్రంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించి ప్రాణాలను సురక్షంగా కాపాడుకోవాలని సూచించారు. మద్యం సేవించి, ట్రిబుల్‌రైడింగ్ వంటి చేయరాదని తెలిపారు. మొబైల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్‌చేయరాదని, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్‌లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ కిరణ్‌కుమార్, మోహన్‌రామ్, బాలాజి, ప్రజలు పాల్గొన్నారు.

దేవతా విగ్రహమూర్తుల ప్రతిష్ట

రామసముద్రం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని కాప్పల్లె గ్రామ పంచాయితీ అజ్జమరెడ్డిపల్లె గ్రామ సమీపంలోని మోడెం పార్వతమ్మ, సిద్దప్పలచే నూతనంగా నిర్మించిన దేవాలయంలో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట గావించారు. 30 నుంచి బుధవారం 1వ తేది వరకు ఈ విగ్రహాలకు పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 9గంటల నుంచి మహాగణపతి పూజ, గంగపూజ, సాయంత్రం 4.30గంటల నుంచి పూజలు, ప్రధాన కలిశ స్థాపనం, అంకురార్పణం విగ్రహ జలక్షీరాధివాసం, మంగళ హారతి, తీర్థ ప్రసాదాలు ఉంటాయన్నారు. మద్యాహ్నం 12గంటలకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరనూ ధన, కనక, వస్తు,రూపేనా సహకరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారికృపకు పాత్రులు కావాలని తెలిపారు.

ఈఓఆర్‌డిగా ఎంజిటి ప్రసాద్

కురబలకోట, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

చిత్తూరుజిల్లా గంగవరం మండల ఈఓఆర్‌డిగా ఎంజిటి ప్రసాద్‌ను ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన అంగళ్ళు గ్రామ సచివాలయ సెక్రటరీగా పనిచేస్తూ పదోన్నతిపై గంగవరం ఈఓఆర్‌డిగా ఉత్తర్వులు అందాయి. ఈయన మొదటి వాల్మీకిపురంలో గ్రామసెక్రటరీగా పనిచేస్తూ పెంచుపాడు, అంగళ్ళు, కురబలకోట సెక్రటరీగా పనిచేశారు. ఈయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 2020లో అప్పటి జిల్లా కలెక్టర్ ఉత్తమ, గ్రామ సెక్రటరీగా ప్రసంశలు అందుకొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు కలెక్టర్ చేతుల మీదుగా ప్రసంశాపత్రాన్ని అందుకొన్నారు. ఈఏడాది మదనపల్లె ఆర్డీఓ నుంచి ప్రసంశాపత్రం అందుకొన్నారు.ఈయన పదోన్నతిపై వెళ్ళడంతో సహచర ఉద్యోగులు, వైపాకా నాయకులు అభినందించారు.

న్యూ ఇండియా మొబైల్స్‌లో విద్యార్థులు ప్రతిభ

కురబలకోట, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

న్యూ ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మిట్స్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ చివరి సంవత్సరం చదువుతున్న ససియా, క్రిష్ణ, శివసాయి, యశశ్వని, సునీత, విద్యార్థులు అగ్రికల్చర్ విభాగంలో జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి పొందారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇండియా మొబైల్స్ కాంగ్రెస్, మీడియా టెక్నాలజీ ఫారంఅనే దీనిని డిపార్ట్‌మెంటు, కమ్యూనికేషన్ సెల్యూలర్ ఆపరేటర్ అసోసియేషన్‌ఆప్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన అగ్రికల్చర్ విభాగంలో రెండవ బహుమతి పొందారని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరు తయారుచేసిన బౌండరీ ఫైరింగ్ తిక్కాయాపన్ కనుగొన్నారని ఆయన తెలిపారు. ఈ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్, డీన్‌లు, విభాగాదిపతులు అభినందించారు.

రాత్రిపూట ఆటో నడుపు డ్రైవర్లకు అనుమతి

పీలేరు, అక్టోబరు 30 ప్రభాతవార్తః

స్థానిక పోలీసు కార్యాలయంలో అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి సూచనలు మేరకు రాత్రిపూట ఆటోలు నడుపుకొనుటకు అనుమతి కోసం శ్రీబిస్మిల్లా ఆటోయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేషావలి ఆధ్వర్యంలో సోమవారం 5 ఆటోలకు అనుమతి తీసుకోవడం జరిగింది. కావున రాత్రిపూట ఎక్కువ ప్రయాణికులకు ఆటోలకు పీసీ నెంబరులను సీఐ, ఎస్సై నెంబర్లను గుర్తు పెట్టుకోవాలని , అలాగే మినిమమ్ ఒకటిన్నరచార్జి ఇవ్వాలని ఆటో యూనియన్ లీడర్ బోదేషావలి ప్రయాణికులకు తెలుపుతున్నారు. ఇకమీదట రాత్రిపూట 5ఆటోలు మాత్రమే తిరగాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై నరసింహుడు, ఏఎస్సై హేమ, విజయ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రజలు ప్రశాంతంగా జీవించాలి

దువ్వూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త:

గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకొచ్చి ప్రశాంతంగా జీవించాలని మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ఇరువర్గాలను పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయని వాటిని పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని లేకపోతే స్టేషన్‌కు వస్తే పరిష్కరిస్తామన్నారు. ఆ విషయాలను మనసులో పెట్టుకొని ఘర్షణలకు దిగరాదన్నారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలుంటే తమ దృష్టికి తేవాలన్నారు. మట్కా, గ్యాంబ్లింగ్ తదితర వాటిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇరువర్గాల ప్రజలు శాంతియుతంగా జీవించాలని తమ పిల్లలను మంచి చదువుతు చదివించుకోవాలన్నారు. ఈ కౌన్సెలింగ్‌లో ఎస్సై శ్రీనివాసన్, సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

– ఎస్సై కొండారెడ్డి

రామాపురం, అక్టోబరు 30, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మండలంలోని బండపల్లి టోల్‌గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. అధిక సంఖ్యలో వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయని ద్విచక్ర వాహనదారులు పరిమిత వేగంతో వాహనాలు నడపాలని హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు తప్పక పాటించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆపస్ నూతన కార్యవర్గం ఎన్నిక

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 30, ప్రభాతవార్త:

ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) కడప జిల్లా నూతన అధ్యక్షుడిగా శెట్టెం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా దేవిరెడ్డి కొండారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా గౌరవాధ్యక్షులుగా బాలానాయుడు, కోశాధికారిగా సి.శ్రీనివాసులు, జిలాన్ల ఉపాధ్యక్షులుగా నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగమునీశ్వర్‌రెడ్డి, రామకృష్ణా రెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, నాగరాజు, నాగలక్ష్మి, కార్యదర్శులుగా రమణ య్య, ప్రకాష్‌రెడ్డి, చంద్రమోహన్, కార్యవర్గ సభ్యులుగా జనార్ధన్, మీడియా ఇన్‌ఛార్జి బాలకృష్ణుడు, క్రీడా కన్వీనర్ సతీష్, సాంస్కృతిక కన్వీనర్‌గా రామచంద్ర, సేవా కన్వీనర్‌గా బోగేశ్వరయ్య, డివిజనల్ కార్యదర్శిగా రామమోహన్‌రెడ్డి ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గంతో పరిశీలకులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారులుగా సంజీవరెడ్డి, బాలానాయుడులు వ్యవహరించారు.

వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని వినతి

జమ్మలమడుగు, అక్టోబరు 30, ప్రభాతవార్త:

వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల అసిస్టెంట్ ఇంజినీర్ సురేంద్రకు భాజాపా ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరు మోటు నిత్యం రద్దీ గల ప్రాంతం. కావునా పాఠశాలకు వెళ్లే వారు, ఆసుపత్రి, రేషన్ తదితర వారితో జనసంద్రంగా ఉంటుంది. అక్కడ వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌ఏఈ సురేంద్రరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సదర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గతంలో కన్నెలూరు మోటు వద్ద భారీ వాహనాల కారణంగా చాలా మంది పాదాచారులకు, స్కూలు విద్యార్థులకు, వృద్ధులకు అనేక ప్రమాదాలు జరిగాయని తెలిపారు. తక్షనమే వేగ నిరోధకాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు షేక్ షరీఫ్, యువరాజు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఓ వరం

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఓ వరంలాంటిదని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం నియోజకవర్గంలోని నిమ్మనపల్లె, మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ఒడ్డిపల్లె సచివాలయ పరిధిలో సిఎస్ఐ బాలికల ఉన్నత పాఠశాల నందు, 17వ వార్డు దేవళం వీది సచివాలయ పరిధిలో ఉర్దూ స్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యక్యాంపులను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇంటింటా మెరుగైన వైద్యం అందించేందుకే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష వైద్యక్యాంపులను నిర్వహించడం జరిగిందన్నారు. పేద ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి పేదల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యక్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, కమీషనర్ ప్రమీల, కౌన్సిలర్లు, వైద్యులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని టౌన్ హాలులో రూరల్ మండల ఎంపిటిసిలు, సర్పంచ్‌లతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ్‌కుమార్, కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బారసాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, జెడ్పీ మాజీ వైస్‌ఛ

మోటారు బైక్‌ల చోరీకి పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగలు అరెస్టు

6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

బద్వేలు, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

పలు ప్రాంతాలలో ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్న దొంగల ముఠాను బద్వేలు రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల మేరకు బద్వేలు పట్టణంలోని పలు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న నిఘాలో భాగంగా రూరల్ సీఐ సుదర్శన్ ప్రసాద్, ఎస్ ఐ చంద్రశేఖర్‌లు సోమవారం బి.కోడూరు మండలం ఎర్రి ఓబన్న బావి వద్ద నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి విచారించారు. వీరిలో ప్రకాశం జిల్లా తుర్లపాడు మండలం గొల్లపల్లెకు చెందిన దూదేకుల రసూల్, అదే జిల్లాకు చెందిన హనుమంతుపాడు మండలం, మహమ్మద్ పురం గ్రామానికి చెందిన గుడిమెట్ల సుబ్బయ్య , పల్నాడు జిల్లా గొర్లపల్లె మండలం యల్లటూరు గ్రామానికి చెందిన వరిమూరి సాయికుమార్ , కడప చిన్న చౌక్‌కు చెందిన సయ్యద్ ఖలీల్ అనే నలుగురు బేల్దారి పనిచేసుకుని జీవిస్తూ దుర్వ్యసనాలకు బానిసై చోరీలకు పాల్పడ్డారు. సాయికుమార్ ప్రేరేపణతో ఒక ముఠాగా ఏర్పడి ప్రకాశం జిల్లా దొర్నాల, మార్కాపురం, కాళహస్తి లలో బైక్ దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చారు. గత ఆరు నెలల క్రితం పల్నాడు జిల్లా ప్రకాశం, కడపజిల్లాలోని బద్వేలు, మైదుకూరు ప్రాంతాలలో తిరుగుతూ రాత్రి పూట ఇంటి ముందు ఉన్న ద్విచక్రవాహనాలు చోరీ చేయడంలో సిద్ధహస్తులు, ఈ క్రమంలో పల్నాడు జిల్లా వినుకొండలో ఒక మోటారు సైకిల్, బద్వేలు లో ఒకటి, మైదుకూరు లో రెండు, బి.కోడూరు మండలంలో మాధవరాయనిపల్లెలో ఒకటి, మొత్తం 6 బైక్‌లు దొంగతనం చేశారు. ఈ విషయాన్ని ఎస్పీ సిద్దార్థ్ కౌశిల్ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పీ వంశీధర్ గౌడ్ పర్యవేక్షణలో రూరల్ పోలీసులు నిఘా ఉంచారు.ఈ నలుగురు కడప నుంచి ప్రకాశం జిల్లా వైపుకు వెళ్తుండగా సోమవారం మైదుకూరు సబ్ డివిజన్ క్రైం పార్టీ మరియు సిబ్బంది కలిసి ఎర్రిఓబన్న బావి వద్ద ఆరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఆరు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కేసును చేధించడంలో చాకచక్యంగా పనిచేసిన బద్వేలు రూరల్ సీఐ సుదర్శన్ ప్రసాద్, ఎస్ఐ చంద్రశేఖర్, సబ్‌డివిజన్ క్రైం పార్టీ ఏఎస్ఐ రాంభూపాల్‌రెడ్డి, నాగేంద్ర పోలీసులు అమరేశ్వర్‌రెడ్డి, శివ శ్రీకాంత్‌రెడ్డి, ఖాజా సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయతథ్యం

– టీడీపీ ప్రధాన కార్యదర్శి కిశోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి, అక్టోబరు 30, ప్రభాతవార్త:

రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో తెదేపా, జనసేన కలయికలో 150 సీట్లు గెలిచి అధికారం చేపట్టడం తథ్యమని తెదేపా ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం కిశోర్‌కుమార్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ నాయకులు చేసే అరాచకాలు శృతిమించాయన్నారు. పుంగనూరు, మదనపల్లె, అంగళ్లులలో జరిగిన సంఘటనలపై అమాయకులపై 307 సెక్షన్లు పెట్టడంతో వైసీపీ అరాచకాలు మరింత ఎక్కువయ్యాయన్నారు. వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెదేపా విజయం సాధించి అత్యధిక సీట్లు సాధించి మరోసారి సీఎంగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టడం ఖాయమని కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. జనసేన తెదేఆతో కలవడం సుభపరిణామమన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇప్పటికే గ్రామాల్లో వైసీపీ అరాచకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, వాల్మీకిపురం మండలం తెదేపా యువ నాయకులు మద్దెల గిరిబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

దువ్వూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త:

దువ్వూరులోని స్థానిక తహసీల్దారు కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల స్థాయి అధికారులు వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మండల ప్రత్యేక అధికారి ఓబులేసునందన్, తహసీల్దార్ రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలపై వీఆర్వోలతో, పంచాయతీ కార్యదర్శులతో చర్చించారు. వీటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గృహ నిర్మాణంపై సమీక్ష నిర్వహిస్తూ లబ్ధిదారుల్లో అవగాహన కల్పించి త్వరగా గృహాలు నిర్మించుకునేలా చేయాలన్నారు. అలాగే పాఠశాల విద్య తదితర అంశాలపై చర్చించారు. మహిళా పోలీసులు గ్రామాల్లో ఎటువంటి నేరాలు జరగకుండా చూడాలని, బాల్య వివాహాలు నిరోధించాలని, బడిబయట పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. సమీక్షా సమావేశంలో ఏఈలు సుబ్రమణ్యం, ప్రకాష్, శాంతి, కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో 681మందికి వైద్యసేవలు

పులివెందుల రూరల్, అక్టోబరు 30, ప్రభాతవార్త :

పులివెందులలోని బాకరాపురం, నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 681మందికి వైద్యసేవలు అందించారు. రోగులకు ఇక్కడికి వచ్చి వైద్యసేవలు పొందారు. ఈ శిబిరాలను పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్లు వైఎస్ మనోహర్‌రెడ్డి, హఫీజుల్లా, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కమీషనరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమ పథకాలు

పులివెందుల రూరల్, అక్టోబరు 30, ప్రభాతవార్త :

వైకాపా హయాంలోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డిలు అన్నారు. పులివెందులలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా హయాంలో ప్రజలకు జరుగుతున్న మేలు గురించి వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం

రామాపురం, అక్టోబరు 30, ప్రభాతవార్త:

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు వరం లాంటిదని ఎంపీడీవో హైదరవల్లీ వైద్యాధికారి విజయ్‌కుమార్‌లు అన్నారు. మండలంలోని సరస్వతిపల్లి సచివాలయం వద్ద సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వాటి ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పలు రకాల వ్యాధులకు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామాల్లో జరిగే ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పలు వ్యాధులకు సంబంధించిన వైద్యాధికారులు వ్యాధిగ్రస్థులకు చికిత్సలు చేసి వవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వినోద్‌కుమార్, పీఓపీఆర్డీ ఉషారాణి, ఉపసర్పంచ్ పద్మజ, ఎంపీటీసీ నాగభూషణమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీపీ నాయకులు సూరం వెంకట సుబ్బారెడ్డి, చంద్రయ్య, సత్యనారాయణరెడ్డి, వెంకట సుబ్బయ్య, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మై డిజిటల్ వరల్డ్ తరగతులపై అవగాహన సదస్సు

పెండ్లిమర్రి, అక్టోబరు 30, ప్రభాతవార్త:

పెండ్లిమర్రిలోని కేజీబీవీలో సోమవారం విద్యార్థులకు మై డిజిటల్ వరల్డ్ తరగతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా ఎంఈఓ-1 సుజాత, ఎంఈవో-2 గంగాదర్ నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ శివారెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు సెమినార్ తదితర అంశాలపై వివరించారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

నిమ్మనపల్లె, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం నిమ్మనపల్లె మండలంలోని ముష్టూరు సచివాలయం నందు ఆరోగ్య సురక్ష వైద్యక్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇంటింటా మెరుగైన వైద్యం అందించేందుకే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష వైద్యక్యాంపులను నిర్వహించడం జరిగిందన్నారు. పేద ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి పేదల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యక్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సురక్ష క్యాంపులో 528మంది ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యలపై హాజరైనారు. ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా కంటిఅద్దాలను, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసి, సింగల్‌విండో ఛైర్మెన్, మండల పార్టీ అధ్యక్షులు,సచివాలయ కన్వీనర్లు, సర్పంచ్, వైస్ ఎంపిపి రమేష్ బాబు, దీక్షితరాణి, రాజేశ్వరీ, వెంకటభరత్‌లు హాజరయ్యారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలుఅందించడమే లక్ష్యం

కలకడ, అక్టోబరు 30 ప్రభాతవార్తః

మండలంలో దొడ్డిపల్లె, గంగాపురం పంచాయతీ పరిధిలలోని గంగాపురం, వడ్డిపల్లె, గోపాలపురం, గంగాపురం కురవపల్లె, కత్తివారిపల్లె గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పట్ల ఎంతో దద సంకల్పంతో రాష్ట్ర అభివద్ధి కోసం ప్రవేశ పెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందుతున్నదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏస్థాయిలో ఏవర్గాలకు చెందుతున్నాయో ఏమాత్రం అందుతున్నాయో అనే అంశంపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి అభివద్ధి ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం ఈదేశంలో ఏకైక ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. ఇదే కాకుండా ముందు ఎన్నడూ లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తుంటే ప్రతిపక్షాలు కావాలనే ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని ప్రజలలోకి తీసుకెళ్తున్నారని ప్రతి పక్షం ఎన్ని చెప్పినా ప్రజలు ప్రభుత్వంవైపే ఉన్నారని మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే వస్తుందని ప్రజలు స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నియోజకవర్గ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి ప్రతి గడప తొక్కుతూ ప్రతి పేదవాని సమస్యను తెలుసుకుని వెంటనే అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు కొనసాగిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు గహసారథులు, అధికారులు, సచివాలయ సిబ్బంది వలంటీర్లు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలించాలి

గాలివీడు, అక్టోబర్ 30(ప్రభాతవార్త):

బాల్య వివాహాలను నిర్మూలించాలని లక్కిరెడ్డిపల్లి సీడీపీఓ పద్మావతి తెలిపారు. సోమవారం మండలంలోని నూలివీడు సెక్టార్ స్థాయి నందు బాల్య వివాహాల నిర్మూలన, రక్తహీనతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాల్యవివాహం దురాచారం అని, దీనివల్ల పిల్లలు ఉజ్వల భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయసులోనే వివాహం చేయడాన్ని మానుకోవాలన్నారు. బాల్య వివాహం చేయడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకోవాలన్నారు. ఎక్కడైనా అంగన్వాడీ పరిధిలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం వస్తే1098, 112, 100, 181 టోల్‌ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఎంఎస్‌కే, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలుగుదేశం, జనసేన సమన్వయ కమిటి సమావేశానికి హాజరైన రితేష్‌రెడ్డి

బద్వేలు , అక్టోబర్ 30 ప్రభాతవార్త :

కడపలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం, జనసేన సమన్వయ కమిటి సమావేశానికి బద్వేలునుంచి తెలుగుదేశం నాయకులు రితేష్‌రెడ్డి, రోశన్న లు హాజరయ్యారు. ఈ సమన్వయ కమిటి సమావేశంలో పలు అంశాలపై చర్చించడమే కాక సంయుక్తంగా ఎన్నికలకు ఎలా సమాయత్తం కావాలనే అంశంపై చర్చించినట్లు యువనేత తెలిపారు. రాబోయే ఎన్నికలలో పార్టీ బలోపేతానికి కృషి చేసి తెలుగుదేశం గెలుపునకు కృషి చేయాలని సమావేశంలో తెలిపినట్లు పేర్కొన్నారు.

ఉద్యాన కళాశాలలో వినాయక విగ్రహానికి భూమిపూజ

రైల్వేకోడూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతి ఉద్యానకళాశాల ఆవరణంలో సోమవారం జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి కళాశాల డీన్ డాక్టర్ గోపాల్ భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. ఎంతోకాలంగా కళాశాలలో వినాయకుడి విగ్రహం లేక కొంత కొరతగా ఉండేదని, సోమవారంతో ఆ కొరత తీరిపోయిందని పంజం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకబృందం డాక్టర్ సిహెచ్ రూత్, స్వరాజ్యలక్ష్మీ, పలు విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన పడి ప్రజలు జీవితాలు దివాలా పడుతున్నాయి

పీలేరు, అక్టోబరు 30 ప్రభాతవార్తః

సులభంగా రుణాలు ఇస్తామని ఆశ చూపి అధిక వడ్డీలు వసూలు చేసే మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని పీలేరు తహశీల్దారు దనుంజయులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పీలేరు మండలం రేగళ్లు పంచాయతీలో యల్లంపల్లెలో సోమవారం సివిల్‌రైట్సుడే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేగళ్లు పంచాయతీలో మైక్రో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు తిరిగి ద్వాక్రా సంఘాల మహిళలకు రుణాలు ఇస్తున్నట్లు తమ దష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంఘాల ద్వారా అవసరమైన వారికి ఆ సమయంలో విరివిగా రుణాలు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. మైక్రో ఫైనాన్స్ సంస్థలు అందించే రుణాలు ప్రారంభంలో ఆకర్షణీయంగానే ఉన్నప్పటికి అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని సకాలంలో చెల్లించని వారిపై వారు దౌర్జన్యానికి కూడా పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. మహిళలను మైక్రో ఫైనాన్స్ సంస్థల ఆగడాల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చిందని మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా రుణాలు తీసుకోవడం, ఇవ్వడం నేరమన్నారు. తమ గ్రామానికి చెందిన 22 మంది హౌసింగ్ పథకంలో భాగంగా ఉపాధిహామీ పథకం ద్వారా రావాల్సిన బిల్లులు రాలేదని పలువురు గ్రామస్తులు అధికారుల దష్టికి తెచ్చారు. సాంకేతిక అంశాల కారణంగా బిల్లుల చెల్లింపులు ఆలస్యమైందని వీలైనంత త్వరగా చెల్లిస్తామని హౌసింగ్ ఏఈ బాలాజీనాయక్, ఉపాధిహామీ ఎఫ్ఏ మల్లి తెలిపారు. ఏఓ రమాదేవి మాట్లాడుతూ తమ శాఖ ద్వారా వ్యవసాయ డ్రోన్‌ల మంజూరుకు అవకాశం ఉన్నదని ఆసక్తిగల గ్రూపుసభ్యులు తమను సంప్రదిస్తే మంజూరు చేస్తామన్నారు. రూ.10లక్షలు విలువచేసే ఈపథకంలో గ్రూపు సభ్యులు రూ.5లక్షలు చెల్లిస్తే ప్రభుత్వం రూ.5లక్షలు సబ్సిడీగా ఇస్తుందన్నారు. గ్రూపు సభ్యులు చెల్లించాల్సిన రూ.5లక్షలు కూడా తాము బ్యాంకు రుణాలు సమకూరుస్తామని వివరించారు. తమకు గతంలో కేటాయించిన స్మశాన వాటికలో మతదేహాలు ఖననం చేసుకోవడం ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు చెప్పడంతో మరోచోట స్మశాన వాటిక ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తామని తహశీల్దారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి, ఎస్సై రమణ, ఏపీఎం లక్ష్మణరెడ్డి, వైద్యాధికారి సతీష్, పంచాయతీకార్యదర్శి అయ్యప్ప, సంక్షేమాధికారి వినాయకం, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం : అనాథ వృద్ధులకు చేయూత

బద్వేలు అర్బన్ , అక్టోబర్ 30 ప్రభాతవార్త :

ఆసరా కల్పోయిన వృద్ధులను అక్కున చేర్చుకుని వారి బాగోగులు చూసుకుంటున్న పిడతల రవికుమార్ సేవలు ఎంతో సంతోషకరమని లైఫ్ మెడికల్ స్టోర్ నిమ్మకాయల బీమారెడ్డి, రఘురామిరెడ్డి లు పేర్కొన్నారు. సోమవారం కీ.శే. నిమ్మకాయల రాజారెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి ఇంద్రావతమ్మ, వారి కుమారులు పలువురు ఆనందనిలయం నిరాశ్రయుల అతిథిగృహంలోని అనాథ వృద్ధులకు రుచికరమైన బోజనం, పండ్లు, తినుబండారాలు వారి చేతుల మీదుగా అందజేసి అనంతరం వృద్ధులకు అవసరమైన పలు రకాల మెడిసిన్ ను అందజేశారు. ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని లైఫ్ మెడికల్ స్టోర బీమారెడ్డి తెలి పారు. ఈ కార్యక్రమంలో పిడతల రవికుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విఆర్‌ఒలు మీ పద్ధతి మార్చుకోండి

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 30 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలో పనిచేస్తున్న విఆర్‌ఒల పనితీరుపై తహశిల్దారు రామ్మోహన్ ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా విధులను పక్కనబెట్టి కుంటిసాకులు, సొంత పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎన్నోమార్లు విఆర్‌ఒలకు చిలక్కు చెప్పినట్లు చెప్పినా ఎటువంటి లాభం లేదని ఈ దఫా తప్పక పరిణామాలు ఉంటాయని అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ప్రత్యేకంగా విఆర్‌ఒలు, సిబ్బందితో ఆయన సమావేశాన్ని నిర్వహించి పైవిధంగా ఆయన విఆర్‌ఒలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రతిరోజు విఆర్‌ఒలు తప్పక వారి విధుల్లో పాల్గొని తనకు కనపడాలని ఆయన హుకుం జారీ చేశారు. లేనిపక్ష లో ఎవరైనా పద్ధతులు మార్చుకోకుంటే తప్పక జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారిపై చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ అన్నారు.

స్పందనలో అధికారులు : బయటనే గంటలతరబడి ఫిర్యాదు దారులు

రైల్వేకోడూరు మండలంలో ప్రతి సోమవారం నిర్వహించి స్పందన కార్యక్రమం స్థానిక తహశిల్దారు కార్యాలయంలో గంటల పాటు నిర్విరామంగా జరుగుతున్న సందర్భంలో ఫిర్యాదుదారులు లోపలికి వెళ్లలేక గంటల తరబడి కార్యాలయం లోపల, బయట పడిగాపులు కాస్తూ హతవిధి ఏమిటి పరిస్థితి అనుకుంటూ నిరీక్షణతో ఫిర్యాదుదారులు ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఫిర్యాదుదారులపై దయ చూపాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు.

33వ వార్డులో గడపగడపకు ఎమ్మెల్యే కార్యక్రమానికి బ్రహ్మరథం పట్టిన వార్డు ప్రజలు

బద్వేలు అర్బన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని 33వవార్డు గాండ్లవీధిలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రతి ఇంటికి ఏ మేర లబ్దిచేకూరిందో వారి ద్వారానే తెలుసుకున్నారు. అలాగే వాలంటీర్ల పనితీరును గురించి తెలుసుకుని ఇంకా ఏమైనా సమస్యలున్నట్లయితే తమ దృష్టికి తేవాలన్నారు. ప్రజల ద్వారా ఎన్నుకోబడ్డ తాము ప్రజా సేవకే అంకితమని, మాట తప్పని మడమ తిప్పని జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబం వారు ఏదో ఒక లబ్దినిపొందిన వారేనన్నారు. అలాగే గత ప్రభుత్వానికి, వైసీపీ ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. అబివద్ధే ద్యేయంగా నిలుస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడా చైర్మన్ గురుమోహన్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, వార్డుఇన్‌చార్జి రామనబోయిన శ్రీనివాసులు యాదవ్, 34వ వార్డు ఇన్‌చార్జి పూనిపర్తి అనిల్‌కుమార్‌రాజు, డాక్టర్ గాలం సత్య శ్రీనివాసరావు, గానుగపెంట రమేష్‌బాబు, శింగసాని శివయ్య, కేశవరెడ్డి, బిజ్జం రమణ, దుద్దుకూరి సత్యనారాయణ, పంగా చెన్న క్రిష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల స్వామి, గోగుల ప్రసాద్, నరసింహా, గంగయ్య , ఓబుళాపురం ఓబులేసు, సుబ్బరాయుడు, రాజమోహన్, బాలరాజు, శంకరయ్య, పుల్లయ్య, భద్ర య్య, ఆనందరాజు, శివతో పాటు పాల్గొన్నారు. అనంతరం వార్డు ఇన్‌చార్జి రామనబోయిన శ్రీనివాసయాదవ్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

జగనన్న పథకాలకు ప్రజలు బ్రహ్మరథం

బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :

రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వంలో గడిచిన 4 సంవత్సరాలలో చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాలతో లబ్దిపొందిన జనం బ్రహ్మరథం పట్టారని శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోమవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో గ్రామ, వార్డు వాలంటీర్లు వచ్చే నెల 9వ తేది నుంచి తమ పరిధిలోని 50 కుటుంబాల వద్దకు వెళ్లి ఎంతో ఓపికతో వారిని పలకరిస్తూ, 2014లో చంద్రబాబు ప్రభుత్వం, 2019లో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి ఇద్దరినీ బేరీజు వేసుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని ఇంటింటికి వెళ్లి ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరిందో తెలియజేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందని వారు తమ అభిప్రాయాలన అందులో పొందుపరచాలని, బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించాలని వాలంటీర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు మేకల రత్నకుమార్, సర్పంచ్‌లు రామయ్య, లక్ష్మిదేవి, ఎంపీటీసీలు, మైదుకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ శంకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు పాల రామిరెడ్డి,రాజానాయుడు, ఎల్లటూరు శివారెడ్డి, వైసీపీ